సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రపప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 311 పేజీలు: 6 శనివారం 29-3-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606



# పేక మేడల్లా కుప్పకూలాయి

## థాయ్‌లాండ్, మయన్మార్‌లో భారీ భూకంపం

- నేలమట్టమైన భవనాలు
- సగాయింగ్ 'ఫాల్ట్' వల్లే.. భూకంపం
- 7.7 తీవ్రతతో కంపించిన భూమి
- రెండు దేశాల్లో భారీగా ఆస్తి నష్టం
- ప్రాణ నష్టం కూడా అపారమే!
- 1,000 పడకల ఆస్పత్రి నేలమట్టం
- 200 దాటిన మృతులు
- మయన్మార్‌లోనే 180 మంది మృత్యువాత
- భారత్‌లోనూ ప్రకంపనలు
- అన్నివిధాలా సాయం: మోదీ

బ్యాంకాక్/కోల్‌కతా: ప్రకృతి ప్రకోపానికి థాయ్‌లాండ్, మయన్మార్ చిగురుటాకుల్లా వణికిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం ఇరు దేశాల్లోనూ భారీ విధ్వంసం మిగిల్చింది. కాసేపటికే 6.4 తీవ్రతతో మరోసారి భూమి కంపించగా తర్వాత కూడా మరో నాలుగైదు ప్రకంపనాలు వణికించాయి. భారీ భవనాలు కళ్లముందే పేకమేడల్లా కుప్పకూలాయి. పురాతన బ్రిడ్జిలు నేలమట్టమయ్యాయి. మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. చాలాచోట్ల విద్యుత్ సరఫరా లైన్లు తదితరాలు దెబ్బతిన్నాయి. ఇరుదేశాల్లో ఇప్పటిదాకా 200 మందికి పైగా మరణించారు. మయన్మార్‌లోనే 180 మందికి పైగా మరణించారు. 750 మందికి పైగా గాయపడ్డారని సైనిక ప్రభుత్వం ప్రకటించింది. అంతర్జాతీయ సమాజం తక్షణం ఆదుకోవాలని కోరింది. భవనాల శిథిలాల కింద చాలామంది చిక్కుకోవడంతో మృతుల



సంఖ్య భారీగా పెరిగేలా ఉంది. మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి కుప్పకూలింది. అందులో అత్యధికులు మరణించి ఉంటారంటున్నారు. భూకంప కేంద్రాన్ని సెంట్రల్ మయన్మార్‌లో రెండో అతి పెద్ద నగరమైన మాండలేకు సమీపంలో మొన్యవా సిటీకి 50 కిలోమీటర్ల దూరంలో

2లో



# కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

**డీఏ 2% పెంపు పెన్షనర్లకు డీఆర్ కూడా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం**

**ఖరీఫ్‌లో ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ**

**నాన్-సెమీకండక్టర్ పరికరాల కోసం 22,919 కోట్లతో పీఎల్ఐ స్కీం**

న్యూఢిల్లీ, మార్చి 28: కేంద్ర మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు శుభవార్త ప్రకటించింది. వారికి కరువు భత్యం (డీఏ), డిఎఫ్‌లను రెండు శాతం పెంచే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ దీనితో పాటు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని రైల్వే, సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్ల మౌలిక వేతనం/పింఛనులో డీఏ, డీఆర్ 53 శాతంగా ఉన్నాయని.. ఇప్పుడవి 55 శాతానికి పెరిగినట్లు చెప్పారు. ఏడో వేతన సంఘం సిఫారసుల ఆధారంగా.. ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి పెంపు అమల్లోకి వస్తుంది. దీనివల్ల 48.66 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 66.55 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని తెలిపారు. ఎనిమిదో వేతన కమిషన్ ఏర్పాటుకోసం ఎదురుచూస్తున్న వీరికి ఇప్పుడు వేతనాలు, పెన్షన్లు పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ పెంపు కారణంగా కేంద్ర ఖజానాపై ఏటా రూ.6,614.04 కోట్ల భారం పడుతుందని మంత్రి చెప్పారు. కాగా.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు

2లో

# 10 లక్షల కోట్ల పెట్టుబడులు..


# 7.5 లక్షల ఉద్యోగాలే



- కొత్త ఆవిష్కరణలతో భారత్ పరివర్తన
- ఏఐ, డిజిటల్ పురోగతిలో ముందున్నాం
- ఐఐటీ మద్రాసలో చంద్రబాబు ప్రసంగం
- విద్యార్థులతో ఉత్సాహంగా గడిపిన సీఎం
- కరతాళ ధ్వనులు, హర్షాతిరేకాల మధ్య
- ఇంగ్లిష్, తెలుగులో ప్రసంగించిన బాబు
- ఐఐటీ మద్రాసతో కలిసి ఏర్పాటు చేస్తాం
- ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ విప్లవం

చెన్నై, నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. చెన్నైలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-మద్రాస్' (ఐఐటీఎం)లో శుక్రవారం జరిగిన 'ఆలిండియా రిసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడారు. ఐఐటీఎంలో ఆద్యంతం చంద్రబాబు ఎంతో ఉత్సాహంగా, నవ్వుతూ కనిపించారు. విద్యార్థులు సైతం 'జై బాబు.. జైజై బాబు' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, ఆయన ప్రసంగం సమయంలో హర్షధ్వానాలతో హోరెత్తించారు. ఏపీని ఏఐ, డీప్ టెక్నాలజీ హబ్‌గా మార్చుతానని విద్యార్థుల కరతాళధ్వనుల మధ్య చంద్రబాబు

- మిగతా 2వ పేజీలో



# డీకే శివకుమార్‌తో షర్మిల భేటీ

బెంగళూరు, మార్చి: కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. కర్ణాటకలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు పార్టీ జిల్లా అధ్యక్షులతో కలసి డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న షర్మిల ఆయనను కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై డీకేకు వివరించిన ఆమె... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. శివకుమార్‌తో సమావేశంపై ఆమె ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# పుట్టినరోజు నాడే ప్రాణం తీశారు

- పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య
- రెండేళ్లుగా యువతితో ప్రేమలో సాయికుమార్.. కులాలు వేరు కావడంతో ఒప్పుకోని యువతి తండ్రి
- తన కుమార్తెతో మాట్లాడొద్దని హెచ్చరిక.. అయినా ఆమెతో కలిసి బర్త్‌డే జరుపుకోవడంతో ఆగ్రహం
- రాత్రికి స్నేహితులతో కలిసి పార్టీ చేసుకుంటుండగా వెంటాడి హతమార్చిన వైనం






2లో

# నోట్లో నురగలతో ముగ్గురు చిన్నారుల మృతి

కడుపు నొప్పి వస్తోందంటూ నిద్రలేచిన తల్లి.. నిర్జీవంగా కనిపించిన పిల్లలు..

తాము విషంలాంటిదేమీ తీసుకోలేదని పోలీసులకు చెప్పిన తల్లి

రాత్రి షాపులో తెచ్చిన పెరుగుతో అన్నం తిన్నామని.. భర్త మాత్రం పప్పుతో తిన్నాడని వెల్లడి..

# పోలవరం ప్రాజెక్టును మొదటిసారి రాజశేఖరరెడ్డి , రెండోసారి జగన్ విధ్వంసానికి గురి చేశారు

**రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది**

**గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించ లేకపోయారని గగ్గోలు పెట్టిన నిర్వాసితులు**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టును ఆనాడు మధుకాన్ కాంట్రాక్టర్లు రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసంచేశారని,

# పేక మేడల్లా కుప్పకూలాయి





(మొదటి పేజీ తరువాయి)

గుర్తించారు. కేవలం 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించడంతో ప్రమాద తీవ్రత చాలా పెరిగింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో భారీ భవనాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. చటూచాక్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 33 అంతస్తుల భారీ భవంతి నేలమట్టమైంది. దానికింద కనీసం 90 మందికి పైగా చిక్కుకున్నట్టు తెలుస్తోంది. భూకంప తీవ్రతకు భవనాలు అటూ ఇటూ ఊగిపోతున్న దృశ్యాలు, అత్యంత ఎత్తైన ఓ భవనం తాలూకు పై అంతస్తులోని స్విమింగ్‌పూల్ నుంచి నీళ్లన్నీ కిందకు పడుతున్న వీడియోలు వైరల్‌గా మారాయి. ఒకట్రెండు రోజుల్లో మరిన్ని భూకంపాలు తప్పకపోవచ్చన్న హెచ్చరికలు వణికిస్తున్నాయి. అంతర్యుద్ధంతో అతలాకుతలమవుతున్న మయన్మార్‌లో సహాయక, పునరావాస చర్యలు సవాలుగా మారాయి. ఆరు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ విధించారు. బ్యాంకాక్‌లోనూ ఎమర్జెన్సీ ప్రకటించారు. రెండేళ్ల క్రితం తుర్కియేలో 50 వేల మందికి పైగా భూకంపానికి బలవడం తెలిసిందే. ఆ తర్వాత అతి తీవ్ర భూకంపం ఇదే. సైనిక పాలనలో మగ్గుతున్న మయన్మార్‌లో 1946 తర్వాత ఇదే అతి తీవ్రమైన భూకంపం. నేపిడాలో రాజప్రసాదాలు, భవనాలు దెబ్బ తిన్నాయి. ఎక్కడ చూసినా రోడ్లు చీలిపోయి కన్పిస్తున్నాయి. ఐకానిక్ వంతెన, ఆలయాలు తదితరాలు కుప్పకూలాయి. ఇప్పటిదాకా 90 మందికి పైగా మృతదేహాలను వెలికితీశారు. క్షతగాత్రుల సంఖ్య క్షణక్షణానికీ పెరుగుతోంది. చాలామందికి తీవ్ర గాయాలు కావడంతో రక్తానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. మాండలేలో మసీదు కూలి 20 మంది మరణించారు. నగరానికి ఆగ్నేయాన సగాయింగ్ ప్రాంతంలో 90 ఏళ్ల నాటి బ్రిడ్జి కుప్పకూలింది. మా సో యానే బౌద్ధారామం కూడా నేలమట్టమైంది. మృతులు భారీగా పెరగవచ్చని సైనిక నియంత జనరల్ మిన్ ఆంగ్ లయాంగ్ చెప్పారు.

**థాయ్‌లాండ్‌లో...**

భూకంపం ధాటికి ఇళ్లు, కార్యాలయాల నుంచి జనం ఉన్నపళంగా పరిగెత్తుకొచ్చారు. భవనాలు కళ్లముందే కుప్పకూలుతుంటే నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోయారు. బ్యాంకాక్‌లోని 1.7 కోట్ల జనాభాలో అత్యధికులు భారీ అపార్ట్‌మెంట్లలోనే నివసిస్తారు. భూకంపం దెబ్బకు భయాందోళనలకు లోనై కార్లు, ఇతర వాహనాల్లో రోడ్లెక్కడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ చోటుచేసుకుంది. ర్యాపిడ్ ట్రాన్సిల్, సబ్‌వే వ్యవస్థలను తాత్కాలికంగా మూసేయడంతో భారీ జననష్టం తప్పింది. నగరం మొత్తాన్నీ ప్రమాద ప్రాంతంగా పేర్కొన్నారు. కుప్పకూలిన నిర్మాణంలోని భవన శిథిలాలు ఏ క్షణమైనా పూర్తిగా పడిపోయేలా కన్పిస్తున్నాయి. దాంతో శిథిలాల కింద చిక్కిన వారికోసం పోలీసు శునకాలతో వెదుకుతున్నారు. ఆ ప్రాంతాన్ని ప్రధాని షినవత్రా సందర్శించారు. భద్రత దృష్ట్యా ప్రతి భవనాన్నీ క్షుణ్నంగా తనిఖీ చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. అత్యవసర కేబినెట్ సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. బ్యాంకాక్‌లో 10 మందికి పైగా మరణించినట్టు ధ్రువీకరించారు. చాలా భవనాలకు పగుళ్లు రావడంతో లోనికి వెళ్లేందుకు జనం జంకుతున్నారు. మయన్మార్, థాయ్‌లాండ్‌ల్లో భూకంప దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పలుచోట్ల కుప్పకూలిన భవనాలు, నిర్మాణాల కింద చిక్కినవారు హాహాకారాలు చేస్తున్నారు. శిథిలాల నడుమ తమవారి కోసం కన్నీటి మధ్యే జనం వెదుక్కుంటున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. అన్నివిధాలా సాయం: మోదీ న్యూఢిల్లీ: భూకంప విపత్తుపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "జరిగిన ఘోరం చూసి చలించిపోయా. బాధితుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నా. థాయ్‌లాండ్, మయన్మార్‌లకు అన్నివిధాలా సాయం అందించేందుకు భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రెండు దేశాలకూ భారత్ సహాయ తదితర సామగ్రి పంపుతోంది. థాయ్‌లాండ్‌లోని భారతీయుల కోసం బ్యాంకాక్‌లో భారత రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ (о66 618819218) ఏర్పాటు చేసింది. భూకంప మృతుల్లో భారతీయులెవరూ లేరని పేర్కొంది. బ్యాంకాక్‌లో ఏప్రిల్ 4న బిమ్స్‌టెక్ ప్రాంతీయ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు భూటాన్, నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్ అధినేతలు భేటీలో పాల్గొంటారు.

టిబెట్ పీఠభూమి ప్రాంతంలో సంక్లిష్టమైన టెక్టానిక్ ఫలకాలపై ఉన్నందున మయన్మార్‌కు భూకంప ముప్పు ఎక్కువే. ఇక్కడ హెచ్చు తీవ్రతతో కూడిన భూకంపాలు పరిపాటి. భూమి పై పొరలోని ఇండో, బర్మా టెక్టానిక్ ఫలకాలు సమాంతరంగా కదలడమే తాజా భూకంపానికి కారణమని సైంటిస్టులు తేల్చారు. భూ ఫలకాల అంచులను ఫాల్ట్‌గా పిలుస్తారు. లక్షలాది ఏళ్ల కింద భారత ఉపఖండం ఆసియాను ఢీకొట్టడం వల్ల ఏర్పడ్డ సాగయింగ్ ఫాల్ట్‌గా పిలిచే పగుళ్ల వెంబడే తాజా భూకంపం చోటుచేసుకుంది. ఇక్కడ టెక్టానిక్ ఫలకాలు ఏటా 0.7 అంగుళాల చొప్పున పరస్పర వ్యతిరేక దిశలో కదులుతున్నాయి. ఫలితంగా పుట్టుకొచ్చే ఒత్తిడి భూకంపాలుగా మారుతుంటుంది. ఇక్కడ దశాబ్దానికి ఒక్క భారీ భూంకంపమన్నా నమోదవుతుంటుంది. మయన్మార్‌లో గత వందేళ్లలో 6కు మించిన తీవ్రతతో 14కు పైగా భూకంపాలు నమోదయ్యాయి. 1946లో 7.7, 1956లో 7.1 తీవ్రతతో భూకంపాలు వచ్చాయి. 1988 నాటి భూకంపానికి వేలాది మంది బలయ్యారు. 2011, 2016ల్లో కూడా 6.9 తీవ్రతతో భూకంపాలొచ్చాయి. అంతర్యుద్ధంతో అతలాకుతల మవుతున్న మయన్మార్ పాలిట ఈ విపత్తు గోరుచుట్టుపై రోకటిపోటుగా మారింది. భూకంపం తాలూకు ప్రకంపనలు భారత్‌లోనూ కన్పించాయి.

## నోట్లో నురగలతో ముగ్గురు చిన్నారుల మృతి

పటాన్‌చెరు టౌన్: రాత్రి భోజనం చేసి పడుకున్నారు. తెల్లవారుజామున నోట్లో నురగలతో విగతజీవులై కన్పించారు. ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద స్థితిలో మరణించిన విషాద సంఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. ఆస్పత్రిలో చేరిన వారి తల్లి చికిత్స పొందుతోంది. సీఐ నరేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదకపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్యకు 2008లో వివాహం జరిగింది. 2010లో భార్య అనారోగ్యంతో మరణించడంతో 2012లో నల్లగొండ జిల్లా మందాపూర్ గ్రామానికి చెందిన రజిత అలియాస్ లావణ్యను రెండో వివాహం చేసుకున్నాడు. ఏడేళ్ల క్రితం బతుకుతెరువు కోసం రాఘవేంద్ర కాలనీకి వచ్చి ఉంటున్నాడు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, రజిత స్కూల్ టీచర్‌గా పనిచేస్తోంది. వీరికి ఐదో తరగతి చదువుతున్న సాయికృష్ణ (12), నాలుగో తరగతి చదువుతున్న మధుప్రియ (10), మూడు చదువుతున్న గౌతమ్ (8) అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో అంతా కలిసి భోజనం చేశారు. పిల్లలు, రజిత పప్పుతో పాటు షాపు నుంచి తెచ్చుకున్న పెరుగుతో అన్నం తిన్నారు. చెన్నయ్య మాత్రం వట్టి పప్పుతో తిని, ట్యాంకర్ తీసుకుని చందానగర్‌కు వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగిరాగా, రజిత తలుపులు తీసింది. అయితే శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో రజిత తీవ్రంగా కడుపు నొప్పి వస్తోందని భర్తకు చెప్పింది. చెన్నయ్య వెంటనే పిల్లలను నిద్రలేపేందుకు వెళ్లగా ముగ్గురు పిల్లలు నోటి నుండి నురగలు కక్కుతూ చలనం లేకుండా కనిపించారు. దీంతో వెంటనే బయటకు వెళ్లిన ఆయన 'కాపాడండి..'అంటూ అరిచాడు. స్థానికులు రావడంతో పిల్లలు చనిపోయారని, భార్యకు సీరియస్‌గా ఉందని చెప్పాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు రజితను బీరంగూడలో ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్పీ పారితోష్ పంకజ్, సీఐ నరేష్, క్లూస్ టీం ఇంటి ముందు, వెనుక, భవనంపైన పరిశీలించారు. ఘటనపై స్థానికుల్ని ఆరా తీశారు. పిల్లల్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రజితతో అమీన్‌పూర్ పోలీసులు మాట్లాడారు. తాము విషం లాంటిదేమీ తీసుకోలేదని, పప్పు, పెరుగన్నం తిన్నామని, భర్త పప్పుతో అన్నం తిన్నాడని వివరించింది. దీంతో వీరు తిన్న పెరుగులో ఏదైనా కలిసిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాస్పద మరణాలుగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపడతామని తెలిపారు. సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: అమీన్‌పూర్ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో ధర్యాప్తు చేస్తున్నారు. రాత్రి అసలేం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు. మరణించిన చిన్నారులు తీసుకున్న ఆహారంలో ఎవరైనా ఉద్దేశపూర్వంగా విషం కలిపారా? లేక ఫుడ్ పాయిజన్ జరిగిందా? అనేది పరిశీలిస్తున్నారు. చిన్నారుల బ్లడ్ శాంపిళ్లతో పాటు, ఇతర శాంపిల్స్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.


## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఫాస్ఫేట్, పొటాషియం ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. డీఏపీ ఎరువుల ప్రస్తుత రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయి. రూ.22,919 కోట్లతో నాన్-సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలకు ఉత్పాదక ఆధారిత రాయితీ (పీఎల్ఐ) స్కీంను కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ పరిశ్రమ ఎంతకాలంగానో ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తోందని, ఈ ప్యాకేజీ ఆరేళ్లు అమల్లో ఉంటుందని వైష్ణవ్ చెప్పారు. బిహార్లో అత్యంత కీలకమైన కోసీ మేచీ అంతర్గత అనుసంధాన ప్రాజెక్టును కూడా కేబినెట్ ఆమోదించింది. ప్రధానమంత్రి కృషి సించయీ యోజన-సత్వర సాగునీటి లబ్ధి పథకం (ఏఐబీపీ) కింద దీనికి ఆర్థిక సాయం అందించనున్నారు.

ఈ పథకం అంచనా వ్యయం రూ.6,282.32 కోట్లు కాగా.. కేంద్రం బిహార్‌కు రూ.3,652.56 కోట్లు అందిస్తుంది. సాగునీరు, వరద నిర్వహణ కోసం ఇప్పుడున్న తూర్పు కోసి ప్రధాన కాలువను ఆధునికీకరించి.. కోసి నదిలో మిగులు జలాలను మహానంద బేసిన్‌లో సాగునీటి అవసరాలకు మళ్లించడం దీని ప్రధానోద్దేశం. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నేపాల్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. 2029నాటికి పథకం పూర్తవుతుందని, అరారియా, పూర్ణియా, కిషన్‌గంజ్, కతిహార్ జిల్లాల్లో 2.10 లక్షల హెక్టార్లకు అదనంగా సాగునీరు అందుతుందని చెప్పారు. డీఏ బకాయిలు ఏప్రిల్ వేతనంలో! పెరిగిన డీఏ/డీఆర్ బకాయిలను ఏప్రిల్ నెల వేతనంతో కలిపి అందిస్తారు. డీఏ పెంపుతో ఉద్యోగుల వేతనాలు పెరగనున్నాయి. ఉదాహరణకు.. రూ.18 వేల మౌలిక వేతనం కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి (ఈ ఏడాది జనవరి 1 నుంచి) ఇక ప్రతి నెలా రూ.360 పెరుగుతుంది. 18 వేల మౌలిక వేతనం, నెలనెలా రూ.30 వేల జీతం పొందుతున్న ఉద్యోగికి ఇక డీఏ కింద రూ.9,900 అందుతుంది.

## 10 లక్షల కోట్ల పెట్టుబడులు.. 7.5 లక్షల ఉద్యోగాలే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. "దేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలి" అని ఆయన సూచించారు. 1991 ఆర్థిక సంస్కరణల ప్రభావాన్ని గుర్తు చేస్తూ.. "సంస్కరణలు భారత ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఆర్థిక సంస్కరణలతో చైనా ప్రపంచంలోనే రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేటు సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ చేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు మనదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులన్నీ భారత్‌వే." అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "1995లో సీఎం అయ్యాక బిల్‌గేట్స్‌ను కలిసేందుకు ప్రయత్నించాను. అయితే, రాజకీయ నేతలతో ఆయనకు సత్సంబంధాలు లేవు. కలవడం కుదరదని ఆయ న తిరస్కరించారు. అయినా నేను గట్టిగా ప్రయత్నిం చి, భేటీకి ఆయనను ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ పె ట్టాలని బిల్‌గేట్స్‌ను ఆనాడు కోరాను. ఇప్పుడు అదే మైక్రోసాఫ్టకు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. అది ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా గట్టి కృషి చేస్తే ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది". "భారత్‌కు జనాభా గొప్ప వరంలాంటిది. మన దేశానికి ఇంకో నలభయ్యేళ్లదాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి వుంది. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళ వాసులే అధికంగా ఉన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భారతీయులు ముందుంటారు. అందుకే సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్‌స్ట్రీట్‌లలో మనవారిదే ఆధిపత్యం". "గ్రీన్ ఎనర్జీలో ఏపీ ఆధిపత్యాన్ని సాధించింది. ఈ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రెండు రూపాయలకే యూనిట్ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. భారత్ మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాం. గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయో ఎనర్జీ ప్రాజెక్టులో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం." అని చంద్రబాబు తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టును మొదటిసారి రాజశేఖరరెడ్డి , రెండోసారి జగన్ విధ్వంసానికి గురి చేశారు



2019 లో రివర్సు టెండరింగు పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా రెండవ విధ్వంసం జగన్ చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం ప్రాజెక్టు గురించి జగన్ విధ్వంస ముఠా పదేపదే చెబుతున్న అబద్ధాలు, అసత్యాల తీవ్ర స్థాయిలో మంత్రి రామానాయుడు కౌంటరు ఇచ్చారు.చంద్రబాబు ప్రభుత్వం 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం పనులు పూర్తి చేసిందన్నారు 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే 2020 నాటికి పోలవరం పూర్తిచేసి కరువురహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే వాళ్ళమని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించలేక పోయారని నిర్వాసితులు గగ్గోలు పెట్టారని,రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది అన్నారు. 2020 జగన్ విధ్వంసంతో రూ 440 కోట్ల డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయింది అన్నారు. జగన్ విధ్వంస ముఠా, చంద్రబాబు, పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి,రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు ఉందని అన్నారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడమా అని అన్నారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.తెలియక పోవడం తప్పు కాదని,తెలుసుకుని మాట్లాడ లేకపోవడం బాధ్యతారాహిత్యమని మంత్రి అన్నారు.2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబరు 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా గత ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అని అన్నారు.పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు,రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.గత ప్రభుత్వం వల్ల పోలవరానికి రూ 50 వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరాన్ని పట్టాలెక్కించారని తెలిపారు.కేంద్రంలో ప్రధాని, ఆర్థిక మంత్రి,కేంద్ర జలవనరుల శాఖ మంత్రి చంద్రబాబు కలిసి తొమ్మిది నెలల కాలంలోనే రూ 12 వేల 157 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని, ఇప్పుడు అడ్వాన్స్‌గా 5052 కోట్ల రూపాయల నిధులు పోలవరం కోసం మంజూరు చేయించారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రూ 440 కోట్లు రూపాయలు డయా ఫ్రమ్ వాల్ కు నష్టం వాటిల్లిందని,వందల కోట్ల రూపాయలు గైడ్ బండకు కూడా నష్టపరిచిందని తెలిపారు.రూ 829 కోట్లు నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారని అన్నారు.రూ 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఎగువ కాపర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయని అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు.డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబరు నాటికి పూర్తిచేయాలని,రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీ లను జులై 2026 నాటికి పూర్తిచేయాలని సూచించామని తెలిపారు.

## పుట్టినరోజు నాడే ప్రాణం తీశారు

పెద్దపల్లి: కుమార్తెను ప్రేమిస్తున్నాడనే కోపంతో ఓ యువకుడిని యువతి తండ్రి కిరాతకంగా హతమార్చిన దారుణ ఘటన గురువారం రాత్రి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో కలకలం సృష్టించింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ (20), అదే గ్రామానికి చెందిన ఓ యువతి రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరుకావడంతో వారి ప్రేమకు యువతి తండ్రి ముత్యం సదయ్య అడ్డుచెప్పాడు. తొమ్మిదో తరగతిలోనే చదువు మానేసిన సాయికుమర్‌ను ఇకపై తన కూతురితో మాట్లాడొద్దని పలుమార్లు హెచ్చరించాడు. అయినా యువతీయువకులు తరచూ మాట్లాడుకోవడ ంతోపాటు గురువారం ఉదయం కలిసే సాయికుమార్ బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సమాచారం తెలియడంతో రగిలిపోయిన యువతి తండ్రి ముత్యం సదయ్య గురువారం రాత్రి 10 గంటలకు సాయికుమార్‌ను గొడ్డలితో నరికి చంపాడు. పెద్దపల్లిలోని హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ సెకండియర్ చదువుతున్న యువతిని సాయికుమార్ గురువారం కలిశాడు. ఆమెతో కలిసి బర్త్‌డే వేడుకలు చేసుకున్నాడు. రాత్రికి గ్రామంలో నలుగురు స్నేహితులు పూరెల్ల అఖిల్, చిలుమల హన్సిక్, కామెర అభిషేక్, చెవుల రాకేశ్‌తో కలిసి కేక్ కట్ చేశాడు. ఆపై స్నేహితులంతా మద్యం తాగేందుకు సిద్ధమయ్యారు. స్నాక్స్ కోసం రాకేశ్, అభిషేక్ కిరాణా దుకాణానికి వెళ్లగా.. అదే సమయంలో అక్కడికి చేరుకున్న యువతి తండ్రి వెంట తెచ్చుకున్న గొడ్డలితో సాయికుమార్‌పై దాడి చేశాడు. సాయికుమార్ ప్రాణభయంతో పరుగులు తీసినా సుమారు 200 మీటర్లు వెంటాడి గొడ్డలితో వేటు వేశాడు. ఈ క్రమంలో స్నేహితుడు అఖిల్ సదయ్యను అడ్డుకొని అతన్నుంచి గొడ్డలిని లాక్కున్నాడు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com



# భగత్ సింగ్ చరిత్ర నేటి యువతకు ఆదర్శం: ఎస్ ఎఫ్ ఐ




**చీమకుర్తి అస్త్రం ప్రతినిధి:** భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ మరణించి 94 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ తన వర్ధంతి సందర్భంగా ఆయన గురించి మాట్లాడుకుంటున్నామంటే దేశం కోసం దేశ స్వతంత్రం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. భగత్ సింగ్ తన మూడు సంవత్సరాల వయసులోనే పొలంలో మొక్కలు నాటుతున్నప్పుడు అతను గడ్డి పరకాల నాటుతూ ఉన్నాడు తన తండ్రి భగత్ ఏం చేస్తున్నావ్ అని అడిగితే చాలా గన్నుల చెట్టు నాటుతున్నాను చెట్టు పెద్దదయి గన్నులు కాస్తాయి అవి మన దేశ పౌరులందరికీ ఇచ్చి యుద్ధం చేయొచ్చు అని అంటాడు. భగత్ సింగ్ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవాడు 1920లో గాంధీజీగా ఇచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు 1921 దగ్గర చౌర చౌరి దగ్గర జరిగిన ఘటన వల్ల గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేశారు. అది భగత్ సింగ్ ను నిరాశపరిచింది భగత్ సింగ్ 1928 లాలా లజపతిరాయ్ బ్రిటిష్ వారి లాటి దెబ్బలకు మరణించారు. భగత్ సింగ్ కోపద్రానికి గురై లాల లజపతిరాయని చంపిన బ్రిటిష్ వారిపై పగ తీర్చుకునేందుకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు పార్లమెంటుపై 1929న బాంబులు విజయాలు ఇన్ క్లాత్ జిందాబాద్ ఇంక్లార్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బాంబులు విసిరారు. భగత్ సింగ్ ను రాజ్ గురు సుఖదేవులను 1931 మార్చి 24న ఉరి తీస్తామని బ్రిటీష్ గవర్నమెంట్ చెప్పింది . కానీ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను జనాల మధ్యలో ఉరితీస్తే జనాలు తిరగబడతారని ఆలోచించి ముందుగా అంటే 1931 మార్చి 23న భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులను ఉరి తీశారన్నారు.డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు విద్యార్థులు కూడా దేశ రాజకీయాల పట్ల దేశంలో జరుగుతున్న దోపిడి పట్ల అవగాహన ఉండాలని విద్యార్థులు కూడా పోరాటాల్లో చురుగ్గా ఉండాలని మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల అధ్యక్షుడు జి. దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం శ్రీ గౌతమీ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. వీరాస్వామి, డివైఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జె. ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాద్, ప్రేమ్, మని కాలేజీ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### హాజరైన కోవిలంపాడు ముస్లిమ్ సోదరులు

చంద్రశేఖరపురం, అస్త్రం మార్చి 28: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం అమరావతి మైదానం లో ప్రత్యేక ఇఫ్తార్ విందును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి భారిగా ముస్లిం సోదరులు హాజరు అయ్యారు .ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ఇఫ్తార్ తో ఉపవాస దీక్షను ముగించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు.అనంతరం ఈ సందర్బంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం భక్తి సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అందరికి శాంతి సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సి యస్ పురం మండలం లోని కోవిలంపాడు గ్రామం ముస్లిం సోదరులు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ,టీడీపీ గ్రామా పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ,షేక్ రుసుము అహమ్మద్ బాషా ,రుసుము ఖాజావలి ,షేక్ మహబూబ్ బాషా ,షేక్ రసూల్ ,షేక్ ఖలీల్ ,రుసుము సన్నీ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను సన్మానించిన ముస్లిం సోదరులు



**చీమకుర్తి అస్త్రం ప్రతినిధి:** ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను ముస్లిం సోదరులు ఘనంగా సత్కరించారు.ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో చివరి శుక్రవారంను పవిత్రంగా భావిస్తారు. అయితే ఈ సందర్భంగా శుక్రవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను కలిశారు. అనంతరం ముస్లింలు ఇస్లామిక్ మత ప్రవక్త మహమ్మద్ పుట్టిన ప్రదేశం మక్కా నుంచి తెచ్చిన జమ్-జమ్ నీటిని, ఖర్జూరాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని, ముస్లిం యూత్ అధ్యక్షులు రఫీ, అహమ్మద్ బాషా, అబుసలే, అమానుల్లా, కరీం,సాదిక్, నజీర్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు నక్షత్ర కళాశాల , సిద్ధార్థ పాఠశాల విరాళం






కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు పట్టణ ప్రజల భద్రతా చర్యలలో భాగంగా కాలేజ్ పరిసర ప్రాంతాలలో విద్యార్థినిల భద్రత వారి బాధ్యతగా భావించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు నక్షత్ర కాలేజ్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, రూ.18,000/ సిద్ధార్థ స్కూలు కరస్పాండెంట్ రామారావు రూ. 12,000/- లు కందుకూరు పోలీస్ స్టేషన్‌కు విరాళంగా అందజేసారు.సీసీ కెమెరాలు పోలీస్ విభాగానికి ఉపయోగపడటమే కాకుండా, ప్రజలకు మరింత భద్రతను అందించేలా ఉంటాయి. భవిష్యత్తులో కూడా మేము సమాజానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## టిడిపి చీఫ్ పాలిట్రికిక్స్ చేస్తుంది

### చిరు ఉద్యోగులపై బ్రహ్మ అస్త్రం ఎందుకు .

### వైసీపీ ప్రభుత్వంలో చిరు ఉద్యోగులను ఎవరిని తొలగించలేదు

### మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాస రెడ్డి



హనుమంతునిపాడు అస్త్రం ప్రతినిధి : హనుమంతుని పాడు మండలంలో తెలుగు దేశం పార్టీ చీఫ్ పాలిట్రిక్స్ చేస్తుందని మండల వైసీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ స్థానిక మండల పార్టీ కార్యాలయాన్ని దద్దాల ప్రారంభించారు. ఈ సందర్బంగా యక్కంటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసీపీ కార్యకర్తలను అనేక ప్రలోబోలకు లోను చేశారని తెలిపారు. మెము అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క చిరుఉద్యోగిని మార్చలేదని స్పష్టం చేశారు. కాని టిడిపి అధికారం చేపట్టిన తరువాత చిరుఉద్యోగులను మార్చేసి టిడిపి నాయకులు చీఫ్ పాలిట్రిక్స్ కు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. అక్కడ ఉన్న వైసీపీ కార్యకర్తలు మేము మీకు వెన్నంటి ఉంటామని కార్యకర్తలకు భరోసా కలిపించారు.



## వైసీపీ కార్యకర్తలు నా గుండెల్లో ఉంటారు

### నాకు రాజకీయ బిక్ష పెట్టింది హనుమంతునిపాడు.

### కార్యకర్తలసమావేశంలో వైసీపీ ఇంచార్జి దద్దాల

**హనుమంతునిపాడు అస్త్రం ప్రతినిధి :** వైసీపీ కార్యకర్తలు తన గుండెల్లో ఉంటారని వారిని ఎప్పటికి మరిచిపోనని వైసీపీ కనిగిరి నియోజకవర్గం వై సిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం హనుమంతునిపాడు మండల కేంద్రంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాస రెడ్డి తో స్థానిక పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాడు సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి ఎక్స్ ఎంపీపీ, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, ఏరువా వెంకట్ రెడ్డి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి సర్పంచ్, కస్తాల బాలయ్య అధ్యక్షులు, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, నారాయణ సాంబిరెడ్డి , మద్ది తిరుపతయ్య , నారాయణరెడ్డి, నాగార్జున రెడ్డి, %యి%రమణారెడ్డి ,పిచ్చిరెడ్డి, శివ శంకర్ రెడ్డి, కత్తి రాజారావు సర్పంచ్, కస్తాల బేబీ, నారాయణస్వామి ఎంపిటిసి, గురు ప్రసాద్, తానికొండల తిరుపతిరెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి గొబ్బిళ్ళ శ్రీనివాసులు మారెళ్ళ వెంకటేశ్వర రెడ్డి యమహా, నాలి వెంకటేశ్వర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణా తరగతులు : ఏపీఎం లక్ష్మీనారాయణ



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 28 : చంద్రశేఖరపురం వెలుగు ఆఫీసులో స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులకు రుణ మరియు జీవనోపాదుల యాక్షన్ ప్లాను గురించి శిక్షణా తరగతులను ఏపీఎం లక్ష్మీనారాయణ శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా 2025-26 సంవత్సరం సంబంధించిన ప్రతి గ్రామ సంఘము నుండి 5గురు చొప్పున పదవ తరగతి ఆపై చదివిన వారిని సెలెక్ట్ చేసుకొని 27,28,29 తేదీలలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని అమలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రూపు సభ్యులు ఎన్ని లోన్స్, ఎంత అమౌంటు తీసుకున్నారు. అదేవిధంగా 2025-26 సంవత్సరమునకు గ్రూపు సభ్యులకు ఏ టైంలో ఏ లోను కావాలి ఎంత కావాలి అనేదానిపై సర్వే చేయటానికి ఈ మూడు రోజులు ఎన్యుమ రేటర్స్ కి శిక్షణ ఇవ్వటం జరిగిందని అలాగే 1-4-2025 నుండి 7-4-2025 లోపు మండలంలో 905 సంఘాలు మరియు సభ్యులకు ప్రణాళికపై కచ్చితముగా సర్వే నిర్వహించాలని ఏపీఎం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సీసీలు టి. కొండయ్య, డి. సుబ్రహ్మణ్యం,యం. నారాయణమ్మ, విఓఏ లు మరియు ఎన్యుమ రేటర్స్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి: తహసిల్దార్ పి బ్రహ్మయ్య

**చీమకుర్తి, అస్త్రం ప్రతినిధి :** రేషన్ కార్డు దారులు అందరూ ఈ కేవైసీ విధిగా చేయించుకోవాలని మండల తహసిల్దార్ పీ బ్రహ్మయ్య తెలిపారు.చీమకుర్తి పట్టణ మరియు రూరల్ పరిధిలో గల రేషన్ కార్డ్ దారులు, రేషన్ కార్డులో పేర్లు ఉన్న సభ్యులలో ఇంకనూ ఎవరైనా ఆధార్ అనుసంధానం చేయించుకోనని యెడల తప్పనిసరిగా ఆధార్ తో అనుసంధానం చేయించుకొనవలసినదిగా ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గ్రామ/వార్డ్ సచివాలయం / రేషన్ డీలర్ దగ్గర ఉన్న ఈ పాస్ మెషీన్ నందు / ఆదార్ నమోదు కేంద్రంల వద్ద రేషన్ కార్డుకు వారి ఆధార్ నెంబర్ తో అనుసంధానం ( ఈ కేవైసీ ) చేయించుకోవాలని రేషన్ కార్డునకు ఆధార్ అనుసంధానం చేయించుకోనని యెడల నిత్యావసర వస్తువులు ఆగిపోయే అవకాశం ఉందన్నారు. చీమకుర్తి మండల పరిధిలో గల రేషన్ కార్డుకు ఆధార్ తో అనుసంధానం చేసుకోవలసిన లబ్దిదారులు అందరూ తప్పక ఆదార్ నెంబర్ తో అనుసంధానం ( ఈ కేవైసీ ) చేయించుకోవాలని ఆయన సూచించారు.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 29-3-2025



## ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి డోలా



ప్రకాశం/సింగరాయకొండ అస్త్రం ప్రతినిధి : ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ద్యేయమని మంత్రి డా. డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మ్యారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూముస్లిం సోదర,సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనది.ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు.సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. హజ్ యాత్రకు రూ.14 కోట్లు కేటాయించాం. ఇమామ్ లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు.ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎంపీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మ్యారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరులతో కలిసి ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి బైపాస్ సర్జరీ తర్వాత మొట్టమొదటగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషకరమన్నారు. ఆ అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దామచర్ల సత్య అన్నారు.

## శ్రీ నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.2,13,456/-

చంద్రశేఖరపురం, అస్త్రం మార్చి28: చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపును శుక్రవారం ఉదయము 10.00 లకు శ్రీ భైరవేశ్వర స్వామి వారి దేవస్థానము కార్యనిర్వాహణాధికారి డి. వంశీకృష్ణ పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు గార్ల సమక్షంలో శ్రీ స్వామి వారి హుండి లెక్కింపు జరిగింది. తేది.27.02.25 నుండి తేది.28.03.25 వరకు అనగా ముప్పై రోజులకు గాను మెయిన్ హుండిల ద్వారా రూ.1,95,010/- లు, అన్నదానము హుండీల ద్వారా రూ.18,446/- లు మొత్తంగా రూ.2,13,456/- లు ఆదాయము వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమములో కొమ్మినేని వెంకటరావు, ఆలయ అర్చకులు, గ్రామస్తులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.








# పారిశ్రామిక హబ్ గా ప్రకాశం జిల్లా

### మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం/కనిగిరి అస్త్రం ప్రతినిధి: ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏప్రిల్ 2 న మంత్రి లోకేష్, అనంత్ అంబానీ శంకుస్థాపన చేయనున్న రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ స్థాపన ఏర్పాట్లు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని. కనిగిరితో పాటు త్వరలో మార్కాపురం గిద్దలూరు లో రిలయన్స్ బయో గ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో జగన్ పరిశ్రమలు తరిమేసి యువతను ఉపాధి లేకుండా చేశారు. నేడు పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి లోకేశ్ నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్ర యువత కోసం దావోస్ లో లోకేశ్ కాలినడకన పర్యటించారు. ఈ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

## కోవిలంపాడు గ్రామ ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### శీలం రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు



చంద్రశేఖరపురం, అస్త్రం మార్చి 28: గంగమ్మ తల్లి మొక్కుబడులు పొంగళ్ళు నిర్వహించిన సందర్భంగా కోవిలంపాడు గ్రామ ప్రజలకు శీలం రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కోవిలంపాడు ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, నాయుడు లక్ష్మీనారాయణ, కోవిలంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, అమడసాని కేశవరెడ్డి, దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి, సోడా ఆదినారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ వెంకటేశ్వరుడుకి చక్ర స్నానం



కొవ్వూరు అస్తం ప్రతినిధి : కొవ్వూరు పట్టణంలో బసిరెడ్డిపేటలో ని శ్రీ రాజలక్ష్మి సమేత గోదా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శు క్రవారం తో ముగిసాయి. ఆలయ చైర్మన్ దేవగుప్తపు లక్ష్మణరావు పద్మ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శ్రీ యోగ మహా పూర్ణవతి, చక్ర స్నానం ఘనంగా జరిగింది. స్వామివారి గుడి నుండి చక్ర స్నానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా కొవ్వూరు గోషాధ క్షేత్రానికి తరలి వెళ్లారు. పవిత్ర గోదావరి నదిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్రస్నానం చేయించి అనంతరం తిరిగి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 3000 మంది భక్తులకు అన్న వితరణ జరిగింది. అనంతరం సాయంత్రం అనేక రకాల పుష్పాలతో వేద పండితులచే ద్వాదశ ఆరాధన , పుష్పయాగం ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పరిసర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం





కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో శుక్రవారం కళాశాల వార్షికోత్సవం ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా ,నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన తర్వాత నిర్వహించిన మొట్టమొదటి వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. కళాశాలలో అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు, ఏ కళాశాలలో లేనటువంటి ఆస్థాపన సౌకర్యాలు, విద్యార్థినీ విద్యార్థుల్ని ఉద్యోగార్దులుగా తయారు చేసే ప్రక్రియ తమ సొంతమని తెలియజేశారు. అనేకమంది దాతలు కళాశాల అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందించారని వారందరికీ ఈ సందర్భంగా శిరస్సు వంచి నమస్సుమాంజలులు తెలియజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానానికి ఎదగడానికి అనుకూలమైన విద్యావాతరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ చైర్మన్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఈ కళాశాల అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రంలోనే నంబర్ వన్ కళాశాలగా తయారు కావడం ఎంతో సంతోషమని తెలిపారు. దీనికి కృషి చేసిన దాతలు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు విద్యార్థుల విద్యార్థుల్ని అభినందించారు. తాను కళాశాలకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నానని, దానిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలియజేస్తూ, విద్యార్థినీ విద్యార్థులు మరింత మెరుగైన కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా వి వై కోటారెడ్డి మెమోరియల్ బంగారు పతకాలు సాధించిన ఎస్కే. ఉజ్మా, వై. స్నేహ, ఎం.రమణి లను కళాశాల అధ్యాపక బృందంతో పాటు ఆయన కూడా అభినందించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జేసుదాస్ మాట్లాడుతూ ఈ కళాశాల మరింత అభివృద్ధి చెందాలని కోరారు. జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఓ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల పట్ల ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, తమ కళాశాల వైపు నుంచి డిగ్రీ కళాశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ కె వి పద్మావతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సభానంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో ప్రపంచ ప్రఖ్యాత నాటక కర్త విలియం షేక్స్పియర్ రచించిన 'హమ్లెట్' నాటక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బహుమతులు సాధించిన, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందర్నీ ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 29-3-2025





# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా!!!

## స్పందించే వారే లేరా?




### మైన్స్ శాఖ పట్టించుకోవాలి అంటున్నా రెవిన్యూ శాఖ!

### ప్రజా ప్రతినిధులే అక్రమార్కులు??

### వీఆర్ఏ కను సన్నల్లో రవాణా??

### వాగులను దొలిచేస్తున్న అక్రమార్కులు???



చోడవరం అస్త్రం ప్రతినిధి: ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఇసుక రవాణా చేసుకోవచ్చని వెలుసుబాటు కల్పించడంతో అది అక్రమార్కుల పాలిట వరంగా మారింది. చోట మోటా నేతలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది కొనసానల్లో ఇసుక తరలిపోతుంది. వాగులు వంకల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను జెసిబి లతో తీసి లారీల్లో ట్రాక్టర్లలో తరలిస్తూ లక్షల్లో వ్యాపారాలు చేస్తున్నారు. వీటిని నిరోధించాల్సిన రెవెన్యూ శాఖ మేమేమి చేయగలము అది మైన్స్ శాఖ చూసుకోవాలి. అని చెప్పడం గమనార్హం. అనకాపల్లి జిల్లా చోడవరం పరిసర ప్రాంతాల్లో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది.రాత్రి పగలు తేడా లేదు ఇసుక దందా చేస్తున్నారు.చోడవరం మండలంలోని ముద్దుర్తి,గ్రామంలో జోరుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారితో రాజకీయ నాయకులతో రెవెన్యూ శాఖ సహాయ సహకారుల అందిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ముద్దుర్తి వద్ద బెల్లం పెనాల్లో ఇసుకను తీసి టాక్టర్లు లారీల్లో లోడు చేసి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక్కడ టాక్టర్లు లారీల నెంబర్లతో రికార్డు మైంటైన్ చేస్తున్నారంటే ఎంతలా ఇసుక రవాణా జరుగుతుంది ఇట్టే ఇక్కడ ఓ వి ఆర్ ఏ దగ్గరుండి మరి ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని ఆరోపణలు సదరు వీఆర్ఏ అని విలేకరుల ప్రశ్నించగా గడ్డలో స్నానానికి ఎవరు దిగకుండా చూసేందుకు ఉన్నానని చెప్పడం ప్రజలు గడ్డలో స్నానానికి దిగకుండా చూసేందుకు ఉన్నట్లయితే అక్కడనుండే బెల్లపు పెనాల్ లో ఇసుక తీసి లారీల్లో టాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇదే కాకుండా లక్కవరం. గవరవరం. జుత్తాడా. గజపతినగరం. ముదుర్తి భోగాపురం. గోవాడ. గౌరీపట్నం. మార్కమ్మరేవు. పక్కనే ఉన్న చౌడువాడ.విజయరామరాజుపేట ప్రాంతాలలో ఇసుకను చెరువు నుండి కాలువల నుండి బయట కుప్పలుగా వేసి రాత్రులు ఇతర జిల్లాలకు లారీలపై టాక్టర్లతో అధికార పార్టీ ప్రతిపక్షం పార్టీ కుమ్మక్కై ఇసుక వ్యాపారాలు చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి. అయితే ఈ ఇసుక రవాణాకు యూట్యూబ్ విలేకరులు కొంతమంది పత్రిక విలేకరులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇంతలా జరుగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను నిరోధించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన రెవెన్యూ ఇన్స్పెక్టర్



నక్కపల్లి: అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అవినీతి కేంద్రంగా మారిన రెవెన్యూ శాఖలో ఆర్ఐ ఏసీబీ వలలో చిక్కారు. 12వేలు లంచం తీసుకుంటూ నక్కపల్లి ఆర్ ఐ ఎం కన్నబాబు ఏసిబి వలలో చిక్కారు. రైతు వ్యవసాయ భూమిలో బోర్ వేయించడానికి అనుమతి కోసం దరఖాస్తు చేయగా ఆర్ఐ 15వేలు డిమాండ్ చేశారు. రైతు కాళ్ళ వేల్లా పడి12 వేలకి ఒప్పందం చేసుకుని ఆర్ఐ తీరుపై మండిపడి ఏసీబీ అధికారులను రైతు ఆశ్రయించారు. విషయంపై స్పందించిన అధికారులు నక్కపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ ఐ ఎం కన్నబాబును రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.నగదు స్వాధీనం చేసుకుని ఆరైని అదుపులోకి తీసుకొని కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు.

## అంబేద్కర్ సేవారత్న అవార్డుకు కాటపల్లి ఎంపిక

### ఈనెల 30న ఒంగోలులో అవార్డు ప్రధానం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన దళిత నాయకుడు కాటపల్లి అప్పారావు రాష్ట్రస్థాయి అంబేద్కర్ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. గత 30 ఏళ్లుగా అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా పనిచేసి, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, రాజ్యాంగ పరిరక్షణ కోసం పనిచేస్తూ, ఉద్యమ నేతగా, జర్నలిస్టుగా, ప్రజా గాయకుడిగా విశేష సేవలు అందించినందుకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ సేవారత్న అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఈ నెల 30న ఒంగోలులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కారాలు మహోత్సవంలో అందుకోనున్నారు. కాటపల్లికి అవార్డు రావడం పట్ల అంబేద్కర్ సంఘాలు, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, పాత్రికేయులు, పలువురు అభినందనలు తెలిపారు .

## గ్రామ పంచాయతీ లో వీధి దీపాలు ఏర్పాటు

### దీపాల వెలుగుల్లో కించుమండ



డుంబ్రిగుడ:-అస్త్రం ప్రతినిధి: డుంబ్రిగుడ మండల కేంద్రం కించుమండ గ్రామ పంచాయతీ లో శుక్రవారం కించుమండ గ్రామ సర్పంచ్ హరిబారికి చెల్లమ్మ ఆధ్వర్యంలో వీధి దీపాలు ప్రతి స్థంబానికి వెయ్యడం జరిగింది. వీధి దీపాలు వెయ్యడం తో గ్రామం అంత వీధి దీ పాలతో తలుక్ మంటుంది. ఈ సందర్బంగా కించుమండ సర్పంచ్ గ్రామ ప్రజలకు కొన్ని సూచనాలు చేశారు. వీధి దీపలైన మంచినీటి కొళాయినా అందరు మనది అనే బాధ్యతగా వ్యవహారించాలి. అప్పుడే అవి మనకు కొన్నలైన ఉపయోగ పడతాయి. ఈ కార్యక్రమం లో సచివాలయ కార్యదర్శి విజయ్ తో పాటుగా వైస్ సర్పంచ్ బంటు సంజీవ్, వార్డు మెంబర్స్ పాంగి లాల్ బాబు, రూడి అప్పన్న పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ పాపు నాయుడుకు క్యాష్ అవార్డు

చోడవరం అస్త్రం ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 లో భాగంగా చోడవరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి సమూలంగా నిర్మూలన కొరకు కృషి చేస్తున్న చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి.పాపునాయుడు సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, రాహుల్ దేవ్ శర్మ క్యాష్ అవార్డును 27.03.2025 నాడు పాయకరావుపేట లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో సీఐ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించి నాటు సారాయి గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు.



## వలస కార్మికులకు ఆక్వా యాజమాన్యం ఆదుకోవాలి

### ప్రజా సంఘాలు డిమాండ్




పాచిపెంట అస్త్రం ప్రతినిధి: చేపలు,రొయ్యలు చెరువుల పనుల కోసం బ్రతడానికి వెళ్ళి అక్కడ మృతి చెందిన మహిళ దేవుల వెంకటలక్ష్మి మృత దేహం వద్దకు వెళ్లి నివాళులర్పించిన సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు,గిరిజన సంఘం నాయకులు పడాల తమ్మయ్య ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ పాచిపెంట మండలం అలాగే సాలూరు మక్కువ ప్రాంతాల నుండి అనేకమంది బతకడం కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వారికి అక్కడ ఎటువంటి రక్షణ లేకపోవడం వల్ల అనేకమంది మృత్యువాత పడుతున్నారని చనిపోయిన వారి కుటుంబాలకి అక్కడ యాజమాన్యం కూడా ఆదుకునే పద్ధతిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికారులకు ఎంతమంది వలసలు వెళుతున్నారు, ఎంతమంది బతకడానికి వెళ్లి జీవిస్తున్నారు అనే వివరాలు కూడా ఇక్కడ అధికారులు ఎవరికీ తెలియదు.ముఖ్యంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం ఎక్కువగా వలసలు పోతున్నారని ఉపాధి కల్పించే కల్పించే బాధ్యత ప్రభుత్వ అధికారులదేననిఅన్నారు అధికారులదేనని అన్నారు.ఆరు సంవత్సరాలుగా ఈ వెంకటలక్ష్మి ఆమె భర్త గంగరాజు చాపల చెరువు వద్ద పనిచేస్తున్నారని వారికి చాపల చెరువు మేనేజ్మెంట్ యాజమాన్యం స్పందించి ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలి అటువంటి పరిస్థితి రావాలంటే ప్రభుత్వాల దగ్గర ఎక్కడికి వెళ్తున్నారు కూలీలు ఎక్కడ పనిచేస్తున్నారు అనే లెక్కలు వివరాలు ఉండాలి. ఇటువంటి పరిస్థితి లేకపోవడం వలన దిక్కులేని బతుకులు బతుకుతూ చనిపోతే వారికి ఎటువంటి రక్షణ లేదు ఆ కుటుంబానికి అనాథలవుతున్న పరిస్థితిని ఏర్పడుతుందని ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు పోతున్నటువంటి వారి వివరాలను తెలుసుకొని ఎక్కడ పని చేస్తున్నారనేది కూడా ప్రభుత్వం ఆరా తీసే విధంగా ఉండాలని అన్నారు వలస కూలీలను ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని వలసల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు,ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పడాల తమ్మయ్య, సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ సలాది అప్పలనాయుడు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరం

### వ్యవసాయశాఖ అధికారిని ఉమాదేవి

కొయ్యురు అస్త్రం ప్రతినిధి : కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీ లోని లూసం, సాకులు పాలెం లో గంజాయి సాగు నిర్మూలన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు గంజాయి సాగు రవాణా చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని గంజాయి సాగు రవాణాకు పాల్పడితే శిక్షార్హులు తప్పవని హెచ్చరించారు. గంజాయి పంట వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది. దీనికిగాను వ్యవసాయ శాఖ వారు ప్రదాన సాంప్రదాయ పంటలైనటువంటి చోడు సామ వంటి పంటలను సాగు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండన్న సతీష్ పాల్గొన్నారు. రైతులు సాగునీటిబోరు కొట్టించేందుకు అవకాశం కల్పించవలసిందిగా వ్యవసాయ అధికారీ వారిని కోరారు.



6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 29-3-2025

# రహదారి తాగునీరు సౌకర్యం లేక కంటారం గ్రామస్తుల అవస్థలు





కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : తమ గ్రామానికి తాగునీటి సౌకర్యం రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని కంటారం గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం యుచీడి పాలెం పంచాయితీ కంటవరం గ్రామంలో రోడ్డు మంచినీటి సౌకర్యం లేక సుదూర ప్రాంతాల నుండి కాలినడకన వెళ్లి తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఆదివాసి పి వి టి జి గిరిజనులు నివసిస్తున్న ఈ గ్రామంలో కనీస సౌకర్యాలు లేవని, ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆదివాసి గిరిజనులు ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు మారిన ప్రభుత్వాలు మారిన మారని తమ తలరాతలు మారడం లేదని సుమారుగా 7,8 కిలోమీటర్లు కాలినడకన కొండలు గొప్పలు దాటితేనే గాని రోడ్డుకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డోలీమోతలే శరణ్యమని మార్గమధ్యలో అనారోగ్యాలతో మరణించిన సంఘటనలు లేకపోలేదు అన్నారు. తమ కష్టాలను ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిపిన స్పందించడం లేదని, దేవునికి చేతులెత్తి మొక్కిన తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని విచారాన్ని వ్యక్తపరిచారు.అధికారులు, ఏ నాయకులు ఎప్పటి వరకు కంటవరం వచ్చిన సంఘటన కాకడపెట్టి విధిగా కనిపించదని, తమ గ్రామం ఎక్కడ ఉందో, ఎంత దూరంలో ఉందో కూడా అధికారులకు తెలియదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వేరే చెప్పనక్కర్లేదన్నారు. ప్రభుత్వం దృష్టిలోమా గ్రామం గుర్తింపు లేకుండా పోయిందని, అధికారులు ఎప్పుడు స్పందిస్తారో తమ తలరాతలు ఎప్పుడు మారుతాయో తమ గ్రామానికి మౌలిక సదుపాయాలు ఎప్పుడు కనిపిస్తారో అంత చిక్కడం లేదని, గ్రామాల అభివృద్ధి పక్కన పెట్టిన తమకు రహదారి మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆదివాసి గిరిజనులు చేతులెత్తి మొక్కుతూ కోరుతున్నారు.




## మావోయిస్టు వారోత్సవాలు వద్దు... గిరిజనుల అభివృద్ధే ముద్దు

కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి : కొయ్యూరు యూ.చీడిపాలెం పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన పలకజీడి వారపు సంతలో శుక్రవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు .వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.

## కొలువు దీరిన ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ నూకాలమ్మ తల్లి



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం పట్టణం దుడ్డు వీధిలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య జాతరకు సిద్ధమయ్యారు. పూర్వీకుల కాలం నుండి దియ్యా వంశీకులు చేతులు మీదుగా అమ్మవారు పండుగ, ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి సాంప్రదాయం. ఈ ఏడాది స్వర్గీయ దియ్య నారాయణస్వామి కుమారులు నూకాలమ్మ కొత్త అమావాస్య ఉత్సవ ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. చోడవరం చుట్టుపక్కల 30 కు పైగా గ్రామాల నుండి నూకాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం అలనాటి సాంప్రదాయం. వేకువజాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త పూర్వకంగా పసుపు, కుంకుమ, పంచామృతఅభిషేకములు,నూతన వస్త్రములు సమర్పణ మొదలగు పూజాధికములు నిర్వహించబడతాయని స్వర్గీయ నారాయణ స్వామి కుమారుడు వర్మ మీడియాకు తెలియజేశారు.

## విద్యార్థిని కి అండగా కేఎస్ జవహర్



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కృషి పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డు రాదని లావణ్య లక్ష్మి నిరూపించిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కేఎస్ జవహర్ అన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన లావణ్య లక్ష్మి అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన పరిస్థితులను ఎదుర్కొని అలుపెరుగని ఉత్సాహంతో పదో తరగతి పరీక్షలను పూర్తి చేసుకుని తనలోని ప్రతిభను గుర్తించి తనకు అండగా నిలుస్తూ ఉపాధ్యాయుడిగా ఆత్మీయుడుగా అండదండలు అందించిన మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ ను శుక్రవారం వారి నివాసం నందు కలిసి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా లావణ్య లక్ష్మి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన తాను అంగవైకల్యంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నానని, సమాజంలో విశేష ప్రతిభను కనబరిచి ఎన్నో సాధించాలని అనుకున్న తనకు అంగవైకల్యం అడ్డు రావడంతో తను చదువు కూడా దూరమైన పరిస్థితులు నెలకొన్నాయని ఇంటికి వచ్చి చదువు నేర్పమని ఏ ఉపాధ్యాయుడిని అడిగినప్పటికీ నిరాకరించడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అలాంటి పరిస్థితుల్లో కె ఎస్ జవహర్ తనను చదవమని ప్రోత్సహించి ఉపాధ్యాయుడిగా తరగతులను నిర్వహించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో 10వ తరగతి పరీక్షలు రాయడంలో అర్హత సాధించడం ఎంతో ఆనందంగా ఉందని వారి రుణం ఏనాటికి తీర్చలేని ధని లావణ్య లక్ష్మి అన్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కేఎస్ జవహర్, బిజీగా ఉండి కూడా తనకు అండగా నిలబడి విశేష సేవలను అందించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ధాన్యం సేకరణ పై అవగాహన శిక్షణ





కొవ్వూరుఅస్త్రం ప్రతినిధి: రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతను గుర్తించి త్వరితగతిన కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ టి రాధిక, అన్నారు.రభి సీజన్ 2024 2025 ధాన్యం కొనుగోలుపై శిక్షణా తరగతులను శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గం పరిధిలోని వి ఏ లు రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లకు, మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, సివిల్ సప్లై డిటి అధికారులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి ముందే ధాన్యం నాణ్యతను గుర్తించి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కలిగిన సంచులను రైతులకు అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా రైతులు వారి పంటను వాట్సాప్ ద్వారా తెలియజేసే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించి తద్వారా రైతులకు మేలు కల్పించే విధంగా యాప్ను రూపొందించడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా సహకార సంస్థ అధికారి ఎం జగన్నాథరెడ్డి, వ్యవసాయ శాఖ కొవ్వూరు ఏడి పి చంద్రశేఖర్, సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ పి శ్రీరామ్, పాల్గొన్నారు.



## నేషనల్ మజ్దూర్ యూనియన్ నిరసన

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విజయవాడ జోనల్ కమిటీ పిలుపు మేరకు 1/19 సర్క్యులర్ అమలు చేయాలని కోరుతూ కొవ్వూరు డిపో నందు గేట్ మీటింగ్ లో నిరసన తెలియజేయడం జరిగిందని కొవ్వూరు డిపో సెక్రటరీ శివ అన్నారు.శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కొవ్వూరు సభ్యుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కొవ్వూరు డిపో వన్ మ్యాన్ సర్వీస్ విషయంలో కూడా నిరసన తెలియజేస్తూ రీజనల్ సెక్రటరీ ఎస్.డి ముఖర్జీ ఆధ్వర్యంలో డిపో సెక్రటరీ ఎం శివకుమార్ చైర్మన్ సిహెచ్ రమణ గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శివ. పి కృష్ణమోహన్ జాయింట్ సెక్రెటరీ రవి డిపో కమిటీ ఉద్యోగస్తులు ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఘనంగా గూడూరు శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను కొవ్వూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలోని వాత్సల్య వృద్ధాశ్రమ నందు వృద్ధులకు మధ్యాహ్నం భోజనం పళ్ళు పంపిణీ చేశారు అనంతరం. వృద్ధుల మధ్య కేకను కట్ చేసి అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కంటమణి రమేష్ కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, కొవ్వూరు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు చొప్ప అప్పలనాయుడు, కోఆప్షన్ సభ్యులు అహ్మద్ అలీ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభ శెట్టి గంగాధర శ్రీనివాస్, మద్దిపట్ల దొరబాబు, పాక మోహన్ రావు తదితరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




# ద్విచక్ర వాహనాలు డీ ఇరువురికి గాయాలు

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: మండలంలోని కొండగోకిరి సమీపంలో శుక్రవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో విద్యార్థితో సహా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు గ్రామానికి చెందిన మర్రిచెర్ల లోవ లింగంపేట నుండి ద్విచక్ర వాహనంపై కాకరపాడు వస్తుండగా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి దేవిశ్రీప్రసాద్ ట్యూషన్ ముగించుకొని తన స్కూటీపై కృష్ణదేవిపేట నుండి స్వగ్రామం వెళు ్తుండగా మార్గ మధ్యలో కొండగోకిరి వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు హుటాహుటిన కృష్ణదేవిపేట పిహెచ్సి కు తరలించారు. ప్రాథమిక వైద్య సేవలు అనంతరం క్షతగాత్రులను మెరుగైన వైద్య సేవలకై 108 అంబులెన్స్ వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



